ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వలంటీర్లు

విశాలాంధ్ర-చీరాల : ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరవేసేందుకు వాలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని స్థానిక ఓపెన్ ఎయిర్ థియేటర్లో బుధవారం చీరాల మండల, పురపాలక సంఘ పరిధిలోని వాలంటీర్లతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. ఆయా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛందంగా సేవాభావంతో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ బాధ్యుడు కరణం వెంకటేష్, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, బీసీ కమిషనర్ సభ్యులు అవ్వారు ముసలయ్య, వైస్ చైర్మన్లు జైసన్బాబు, రామసుబ్బులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

శింగరాయకొండలో.. టీ తాగిన చంద్రబాబు

విశాలాంధ్ర - శింగరాయకొండ : నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గ పర్యటనకు వెళుతున్న తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడుకు శింగరాయకొండ నేతలు ఘనస్వాగతం పలికారు. స్థానిక కందుకూరు ఫ్లై ఓవర్ వద్ద చంద్రబాబు వాహనాన్ని ఆపిన తెలుగుదేశం నాయకులు ఆయనకు స్వాగతం పలుకుతూ బొకెలు అందిం చారు. బైపాస్‌లో వెంకటేశ్వర కళ్యాణమండపం వెనుకవైపు ఒక టీస్టాల్‌లో టీసేవించిన చంద్రబాబు, స్థానికులతో కొద్ది సేపు మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి, నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు మించల బ్రహ్మయ్య, మండలపార్టీ అధ్యక్షులు వేల్పుల శింగయ్య, పార్టీ నేతలు హరిబాబు, వేల్పుల వెంకట్రావు, బ్రహ్మేశ్వరరావు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు అడుగడుగునా స్వాగతం

- మార్టూరు నుండి కందుకూరు వరకు తరలివచ్చిన నేతలు
- మార్గమధ్యలో గజమాలతో స్వాగతం
- పెద్ద ఎత్తున తరలివచ్చిన జనం
- 'రాష్ట్రానికి ఇదేమి ఖర్మ' కార్యక్రమం - కందుకూరులో రోడ్‌షో

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కందుకూరులో మూడు రోజులు పర్యటించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం మధ్యాహ్నం తాడేపల్లి నుంచి కందుకూరుకు బయలుదేరారు. మార్గమధ్యలో పర్చూరు నియోజక వర్గం శాసనసభ్యులు ఏలూరి సాంబ శివరావు ఆధ్వర్యంలో మార్టూరు- బొల్లాపల్లి టోల్‌గేట్ వద్ద చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి వందలాది బైకుల ద్వారా ర్యాలీగా రేణింగివరం అద్దంకి జంక్షన్ మీదుగా మద్దిపాడు, ఒంగోలు, టంగుటూరు, సింగరాయకొండ మీదుగా కందుకూరుకు చేరు కున్నారు. మార్గమధ్యలో ఎక్కడికక్కడ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుపై పూలవర్షం కురిపించి క్రేన్‌ల ద్వారా గజమాలలు వేసి స్వాగతం పలికారు. పర్చూరు నియోజకవర్గం వరకు ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా అద్దంకి నియోజకవర్గ పరిధిలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌తో పాటు సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో బీఎన్ విజయ్‌కుమార్, ఒంగోలులో మాజీ ఎమ్మెల్యే ఆ పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్, కొండేపి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి, యువనేత దామ చర్ల సత్య చంద్రబాబుకు స్వాగతం పలికారు. ఎక్కడికక్కడ చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సింగరాయ కొండలో ఊహించని విధంగా జనం అధిక సంఖ్యలో హాజరయ్యారు. అక్కడి నుంచి నేరుగా కందుకూరులో రోడ్‌షో నిర్వ హించారు. మూడు రోజుల పాటు చంద్రబాబు నాయుడు రోడ్‌షోలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు స్థానిక నాయ కత్వం పోటాపోటీగా ఫ్లెక్సీలు, హోర్డింగ్స్‌తో పాటు జన సమీకరణపై దృష్టి పెట్టారు. ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఈ రోడ్‌షోకు తరలిరావడంతో కార్యక్రమం హుషారుగా జరిగింది.

టంగుటూరులో.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టంగుటూరు టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం లభించింది. "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గ పర్యటనకు రోడ్డు మార్గాన వెళ్తున్న చంద్రబాబుకు బుధవారం స్థానిక టోల్ ప్లాజా వద్ద టిడిపి నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు టోల్ ప్లాజా వద్దకు భారీగా తరలివచ్చారు. చంద్రబాబు మధ్యాహ్నం 2.30కు టోల్ ప్లాజా వద్దకు వస్తారని నాయకులు ప్రకటించగా నిర్ణీత సమయానికే టోల్ ప్లాజా వద్దకు వచ్చిన టిడిపి శ్రేణులు చంద్రబాబు రాక కోసం వేచి చూసారు. మధ్యాహ్నం 3.20 సమయంలో చంద్రబాబు టోల్ ప్లాజా వద్దకు చేరుకోగా అభిమానుల ఈలలు, కేకలతో టోల్ ప్లాజా ప్రాంతం దద్దరిల్లింది. అప్పటికే క్రేన్ సహాయంతో సిద్ధం చేసిన భారీ గజమాలలను నాయకులు చంద్రబాబుకు అలంకరిం పజేశారు. చంద్రబాబు ఓపెన్ టాప్ వాహనంలో పైకి ఎక్కి ప్రజలందరికీ అభివాదం చేసి కందుకూరు నియోజకవర్గ పర్యటనకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు టంగుటూరు మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, కామని నాగశ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు అబ్బూరి అభిషేక్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధర్నాసి బ్రహ్మానందం, నాయకులు మొలకలపల్లి కోటేశ్వరరావు, తల్లపనేని రవికుమార్, కొమ్మి శ్రీనివాసరావు కొండపి, కందుకూరు నియోజకవర్గాల నుండి టిడిపి అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి చంద్రబాబు ఘన స్వాగతం పలికారు.

ట్యాబ్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన ట్యాబులు, బై జ్యూస్ విధానం ద్వారా విద్యార్థులకు అధునాతనంగా విద్యా బోధన జరుగుతుందన్నారు. మండలంలో మొత్తం 529 మందికి విద్యార్థులకు, 57 మంది ఉపాధ్యాయులకు మొత్తం 586 మందికి ట్యాబులను సరఫరా చేసింది అన్నారు. అనంతరం మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి, జడ్పిటిసి వెన్న ఇందిరా హనుమారెడ్డిలు, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు సర్పంచ్ పల్లెపోగు వరాలు మరియుమండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు చేతులు మీదుగా అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి వెన్న ఇందిరా మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే టాబ్‌లు విద్యాబోధన కార్పొరేట్ స్థాయిలో కొనసాగేవిధంగా ఉపయోగపడుతుందని ,భవిష్యత్తు లో రాణించే విధంగా కృషి చేయాలన్నారు. టాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యాశాఖాధి కారి దేవరకొండ సుజాత, తాడివారిపల్లి సర్పంచ్ జాన్ రత్నం, ఉప సర్పంచ్ వెన్నా పెద్ద సత్యనారాయణ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు కుందురు సత్యనారాయణరెడ్డి, ఏయమ్ సి ఛైర్మెన్ వెన్నా హనుమారెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలోను కార్పొరేట్ కు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం మోడల్ స్కూల్లో 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా విద్యార్థులతో పోటీపడేలా విద్యార్థులను విద్యలో తీర్చిదిద్దుటకు రాష్ట్రంలో విద్యార్థులు భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టారని అన్నారు. కనిగిరి మండలం ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు నేడు పథకం ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాల రూపురేఖలు మార్చేశారన్నారు .కార్పొరేట్ దీటుగా విద్యాబోధన అందాలని చర్యలు తీసుకున్నారన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమం చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వివి రమణయ్య, విద్యా కమిటీ చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు, వైస్ చైర్మన్ మహదేవయ్య, కౌన్సిలర్స్ ఏడుకొండలు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉన్నత విద్య సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పేద విద్యార్థులకు కూడా ఉన్నతమైన భవిష్యత్ ఇవ్వాలన్నదే జగనన్న ఆలోచన అని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు. మండలంలోని అమ్మనబ్రోలు జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులకు ఎమ్మెల్యే సుధాకర్ బాబు శాలువా కప్పి చిరు సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ పెద విద్యార్థులు ఉన్నతమైన విద్య అభ్యస్నతించాలన సంకల్పంతో ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారని అన్నారు. విద్యార్థులకు ట్యాబ్‌ల ద్వారా అత్యున్నత విద్య ను అందుకొని జీవితంలో ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కంచర్ల సుధాకర్ బాబు, పోలవరపు శ్రీమన్నారాయణ మండల వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి ప్రాంతంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు.బుధవారం ఆయన అద్దంకి పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ రూమ్‌ను,సీసీ టివి ఫూటేజ్ రూమ్‌ను ప్రారంభించారు. ఈసందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ అద్దంకిలో పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని పట్టణ,రూరల్ సీఐలను, ఎస్సైలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేరాల నియంత్ర ణకు అద్దంకి పట్టణంలో ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసి వాటిని పోలీస్ స్టేషన్‌కు అను సంధానం చేసినట్లు తెలిపారు.ప్రమాదాలను అరికట్టేం దుకు ముఖ్యమైన ప్రాంతాలలో డ్రమ్ములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చీరాల డిఎస్పీ,శ్రీకాంత్,సీఐలు రోశయ్య, రాజమోహనరావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శింగరాయకొండలో చోరీ

విశాలాంధ్ర - శింగరాయకొండ : స్థానిక కందుకూరురోడ్డులోని మీ సూపర్‌మార్కెట్‌లో దొంగతనం నమోదయింది. మంగళవారం రాత్రి సూపర్‌మార్కెట్‌లోకి పైనుండి రేకులు పగులగొట్టి చొరబడ్డ దొంగలు 15వేల రూపాయల నగదు, సిసికెమెరాల రికార్డింగ్ హార్డ్ డిస్క్‌ను దొంగలించినట్లు షాపు యజమాని వెంకటరమణయ్య ఫిర్యా దు చేశారు. ఆఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ ఫాతిమా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

గురుకుల పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - శింగరాయకొండ : స్థానిక గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థినులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి కట్టాశోభారాణి, జడ్పీ వైస్‌చైర్మన్ యన్నాబత్తిన అరుణ, వైస్‌ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపిపి కట్టాశోభారాణి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఘనంగా ఆమంచి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పాములూరు : చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ 47వ జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక ఆకుపాటి కార్యాలయంలో ఘనముగా నిర్వహించారు. పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మిత్రబృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆమంచి కృష్ణమోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు నాయబ్ రసూల్, గయాజ్, నారాయణ, జైపాల్‌రెడ్డి, బాలాచారి, మాలాద్రిరెడ్డి, మహేంద్ర, సాయి, రవి, మల్లికార్జున, ఆదినారాయణరెడ్డి, శ్రీను, మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి పాల్గొన్నారు.

పేదలహక్కుల సాధనే ధ్యేయం

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర-బల్లికురవ : పేద ప్రజల హక్కుల సాధనైనాకే సిపిఐ పార్టీ ఉద్యమ స్ఫూర్తితో నిరంతరం ముందుకు పోతుందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొణిదెన, బల్లికురవ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సెంటు భూమి కూడాలేని అర్హులే నిరుపేదలందరికీ తక్షణమే భూ పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల మండల కేంద్రమైన బల్లికురలో రహదారి అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చిన అధికార పార్టీ, రోజువారి వ్యాపారాలపై ఆధారపడ జీవిస్తున్న వారందరికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపించాల్సిన బాధ్యత ఉందని గుర్తు ఎరగాలన్నారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఇంచార్జ్ జేబీ శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో ప్రజా స్వామ్యాన్ని కాపాడుకునేందుకు అందరం ఏకమై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాపట్ల జిల్లా నాయకులు తన్నీరు సింగరకొండ, సిపిఐ మండల సీనియర్ నాయకులు వల్లెపు.నరసింహ, సిపిఐ మండల కార్య దర్శి గెల్లా.వెంకటప్పయ్య, కార్యదర్శి ఉయ్యాల బాబు, నిమ్మల అప్పయ్య, నాగబోయిన శివయ్య, అట్లూరు శ్రీనివాసరావు సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేజ్ ఫోర్స్ పారిశుద్ధ్య చర్యలు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని పాములూరు పల్లి గ్రామ సమీపంలో అమరావతి కడప రాష్ట్రీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను విలేజ్ ఫోర్స్ టీం అధ్యక్షుడు శశికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. ఇటీవల ఈ ప్రాంతంలో స్థానిక గ్రామస్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మలుపుల వద్ద ఉన్న పిచ్చి మొక్కలతో రోడ్డు కనిపించగా ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని గుర్తించిన విలేజ్ ఫోర్స్ టీం అధ్యక్షుడు శశి కుమార్‌రెడ్డి టీం సభ్యులతో కలిసి పిచ్చి మొక్కలను తొలగించారు. సుమారు నాలుగు గంటలకు పైగా శ్రమించి మూల మలుపుల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. విలేజ్ ఫోర్స్ టీం రోడ్డు ప్రమాదలను నివారించేందుకు చేస్తున్న కృషిని అభినందిస్తూ అల్లినగరం వైసిపి నాయకులు బంగారు విశ్వరూపం ధన్యవాదాలు తెలిపారు. టీం సభ్యులను అధ్యక్షుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ ఫోర్స్ టీం సభ్యులు కృష్ణ కుమార్, పవన్, బాబు, చిన్ని, సామేలు తదితరులు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'బుర్ర'పై జెడ్పీటీసీల ఫిర్యాదు

వైపీ సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి యోజకవర్గంలో సచివాలయం ఎంపిక ఏకపక్షంగా జరిగిందని జడ్పీటీసీలు టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేశారు. బుధవారం ఒంగోలు పట్టణానికి విచ్చేసిన వై.వి.సుబ్బారెడ్డి తన స్వగృహం నందు జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి,కనిగిరి జెడ్పీటీసీ జిల్లా ఉపాధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి, హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణలు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అలానే వైవి సుబ్బారెడ్డికి కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న పలు సమస్యల గురించి వైవీ సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో సచివాలయం కన్వీనర్ల ఎంపిక ఏకపక్షంగా జరిగిందని తిరుపతి రెడ్డి అన్నారు. అలానే కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఏకపక్షంగా కార్యాలయంలో కూర్చొబెట్టుకొని ఆయనకు అనుకూలమైన వారి పేర్లను కన్వీనర్లుగా పంపారని వారు ఆరోపించారు. అలానే ఎంపీపీకి, జడ్పీటీసీలకు ఏఎంసీ చైర్మన్లకు, తెలియకుండా కన్వీనర్ల ఎంపిక ఏంటని వారు టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.అలానే గ్రామాల్లో ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకుల సమీక్షంలో సచివాలయ కన్వీనర్ లను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే ఆఫీసులో కూర్చుని తయారు చేసిన జాబితాను రద్దు చేయాలని జడ్పీటీసీల జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి వైవి సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేశామని తెలిపారు. అలానే ఏకపక్ష జాబితాను రద్దు చేయకపోతే అవసరమైతే రాష్ట్ర అధ్యక్షులు వైయస్. జగన్మోహన్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. నాన్ లోకల్ ఎమ్మెల్యే కావడంవల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని జడ్పీటీసీలు వారి వద్ద ఆవేదన వెళ్ళబుచ్చారు.సంస్థ గతంగా పార్టీని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి జగన్ ప్రయత్నిస్తుంటే కనిగిరి ఎమ్మెల్యే మాత్రం ఇష్టారాజ్యంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ పార్టీని అధోగతిపాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అలానే మండలంలో సచివాలయ కన్వీనర్ల విషయమే తనకు తెలియదన్నారు.అలానే వెలిగండ్ల మండలానికి జడ్పీటీసీ అయినటువంటి నా సొంత పంచాయతీ అయినటువంటి వెదళ్ల చెరువులో కూడా సచివాలయ కన్వీనర్ల ఎంపిక కూడా మాకు తెలియదన్నారు. అలానే వైసీపీ ప్రజాప్రతినిధులుగా మేమేం చేయాలని వై.వి.సుబ్బారెడ్డి దృష్టికి వారు తీసుకెళ్లామన్నారు. అనంతరం హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ మాట్లాడుతూ నా సొంత పంచాయతీ అయినట వంటి హుస్సేన్ పురం గ్రామానికి చెందిన నా భార్య మంజు భార్గవి సర్పంచ్ అయినా కూడా సచివాలయ కన్వీనర్ ఎంపిక మాకు తెలియకపోవడం బాధాకరమన్నారు. అలానే హనుమంతునిపాడు మండల సచివాలయాల్లో ముగ్గురు కన్వీనర్ల ఎంపికకు తెలియకపోవడం చాలా బాధాకరమని దద్దాల నారాయణ వై.వి.సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేసామన్నారు. వైసీపీ ప్రజా ప్రతినిధులుగా మేం ఏం చేయాలని వై.వి.సుబ్బారెడ్డి దృష్టికి వారు తీసుకెళ్లారు. అలానే కనిగిరిలో గ్రామస్థాయిలో సచివాలయ ఎంపిక గ్రామాల్లో ప్రతినిధులు స్థానిక నాయకుల సమక్షంలో కన్వీనర్లు ఎంపిక జరిగేలా చర్యలు తీసుకోవాలని వై.వి. సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలానే ఈ విషయం త్వరగా పరిష్కరించక పోతే భవిష్యత్తులో పార్టీ కార్యకలాపాలు కానీ మనుగడ దెబ్బ తినే ప్రమాదం ఉందని వారు అన్నారు. ఈ విషయం తెలుసుకున్న వైవి సుబ్బారెడ్డి ఒకసారి పరిశీలించి సమస్యను పరిష్కరిస్తానని వై.వి. సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు.

విమానాల ట్రైల్ రన్‌కు పోలీస్ సిబ్బందితో బందోబస్తు

బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-అద్దంకి : ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి కొరిశపాడు మండలం పి.గుడిపాడు వద్ద నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండిగ్ నందు గురువారం భారత వైమానిక దళం అధికా రులు నిర్వహిస్తున్న విమానాల ట్రైల్ రన్‌కు 200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. విమానాల ట్రైల్ రన్ నిర్వహించే ప్రాంతాన్ని బుధవారం ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించి వైమానికి దళం అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో విమానాలు కిందకు దిగడానికి 16వ నంబరు జాతీయ రహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ నందు గురువారం ట్రైల్ రన్ జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10.30గంటల నుండి 12 గంటల వరకు జాతీయ రహదారిపై వచ్చు వాహనాలను దారి మళ్ళించడం జరుగుతుందన్నారు. గుంటూరు వైపు నుంచి వచ్చు వాహనాలను రేణింగవరం నుండి అద్దంకి వైపు, ఒంగోలు వైపు నుండి వచ్చు వాహనాలను మేదరమెట్ల నుండి అద్దంకి వైపు దారి మళ్ళించడం జరుగుతుందన్నారు. భారత వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ ఆర్ఎస్,చౌదరి మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటలకు విమానాల ట్రైల్ రన్ నిర్వహిస్తామన్నారు. విమానాలు నేల తాకకుండా 100 మీటర్ల ఎత్తులో ప్రయాణిస్తాయని ఈట్రైల్ రన్ విజయవంతం అయితే త్వరలో ఈప్రాంతంలో విమానాలను ల్యాండింగ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

వైఎస్సార్ క్లినిక్‌ల వద్ద వైద్య సేవలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసి నా డాక్టర్ వైఎస్ఆర్ క్లినిక్ లావద్ద ఏర్పాటు చేసి ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలతో వైద్య సేవలు నిర్వహిస్తున్నామని వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని భీమవరం గ్రామంలో బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇంటికి వచ్చివైద్య సేవలో అందించాలనే లక్ష్యంతో 104 ద్వారా వైద్య సేవలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో షుగర్ 23 బీపీ 26 బాలింతల 3 గర్భవతుల 4 జ్వరాలు 5 జలుబు దగ్గులు 11 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ లక్ష్మి. ఆశాలు పాల్గొన్నారు.

వలంటీర్ల ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని కావలి మున్సిపాలిటీ, రూరల్ మండలంలోని గ్రామ సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్ల ఆత్మీయ సమావేశం బుధవారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డితో కలిసి కనిగిరి మాజీ ఎమ్మెల్యే, కావలి నియోజకవర్గం పరిశీలకులు కదిరి బాబురావు నిర్వహించడం జరిగింది. జనవరి 20 తేదీలోపు గృహ సారధుల నియామకం చేపట్టడం జరుగుతుందని అన్నారు. సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు వారికి కేటాయించిన గృహాల పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి వైఎస్సార్ సీపీ పటిష్టానికి కృషి చేయాలని చెప్పడం జరిగింది. గృహ సారథులకు భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్, ఎంపీపీ, జడ్పిటీసి, మాజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన మానిటరింగ్ బృందం

విశాలాంధ్ర-కంభం : స్థానిక పార్కు వీధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అకడమిక్ మానిటరింగ్ బృందం సభ్యులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రార్థన నిర్వహణ తీరును, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు వివరములను, పాఠ్యప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు ఉపాధ్యాయుల దైనందినిలు, బోధనోపకరణాలను పరిశీలించారు. తరగతి వారీగా, సబ్జెక్ట్ వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయుల మాదిరి బోధనను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యా పర్యవేక్షక బృందం సభ్యులు కె.వెంకటరమణయ్య, వై.వీర నారాయణ, బి.పిచ్చిరెడ్డి పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రసూల్ బేగ్, ఉపాధ్యాయులు రహమత్, ఖాసింబాషా, అమినాభి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ఎస్ఎస్‌వి కాలనీలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ పద్మావతి అధ్యక్షతన బుధవారం 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు ట్యాబులు పంపిణీ చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పిటీసి న్యూస్ వెంకట నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాల యందు ప్రత్యేక శ్రద్ధ వహించి గతంలో నాడు నేడు ప్రోగ్రాంలో పాఠశాలలను అభివృద్ధి పరిచిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. కస్తూర్బా పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలకు 40 మందికి నా చేతుల మీద పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి ఆర్ వస్త్రం నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చదువుల గురించి ఎంతో శ్రద్ధతీసుకొని ప్రతి పేద పిల్లవాడు ఉన్నతమైన చదువు చదవాలని ఉద్దేశంతో మంచి నిర్ణయాలతో చదువును ముందుకు కొనసాగిస్తున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు ఆయా పాఠశాల టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : నిత్యావసర సరుకుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని త్రిపురాంతకం తహశీల్దార్ కిరణ్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక మండల పరషత్ కార్యాలయంలో డీలర్ల సమావేశం ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కిరణ్ మాట్లాడుతూ ప్రతిఒక్క డీలర్ల తమ ఆర్‌ఓ ప్రకారం సరుకు తీసుకోవాలని అన్నారు. అధికారులు తనిఖీ చేసే సమయంలో ఈపాస్‌లో వున్న ప్రకారం సరుకులు లేకపోతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీలర్ ఏ డోర్ నెంబర్ నమోదు చేసి వున్న స్థలంలో మాత్రమే సరుకు ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి భ్రమరాంబా, సర్వేయర్ గురవయ్య, ఆర్ఐ ముకుందహరి, డీలర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్

జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

విశాలాంధ్ర-బల్లికురవ : దేశంలో దమ్ము, ధైర్యం ఉన్న ముఖ్యమంత్రిగా జగనన్న పేరొందారని, అలనాటి మహానేతకు దీటైన వారసునిగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రజలంతా మరో మారు ఆశీర్వదించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ వీరరాఘవయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చీమకుర్తి మండలంలో ఎంపీపీగా ఉన్న సమయంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పాఠశాలలో కనీసం టాయిలెట్లు కానీ, మంచినీరు కానీ, ఏకరూప దుస్తులు కానీ ఇచ్చిన పాపాన పోలేదని, కార్పోరేట్ వ్యవస్థలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారన్నారు. ఈ స్థితిలో తాను మండలంలోని పాఠశాలలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడంతో పాటు పలుచోట్ల మంచినీటి పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇంతటి అభివృద్ధి తెలుగుదేశం పార్టీ నేతల కళ్లకు కనిపించడం లేదా అంటూ చురకలు అంటించారు. శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ బాచిన కృష్ణచైతన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న చూపిన బాటలోనే తుదివరకూ నడుస్తానని, అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా, బడుగు బలహీన వర్గాల వారికి అందని ద్రాక్షగా మారిన ప్రభుత్వ పథకాలను వారి దరికి చేర్చే వరకు అవిశ్రాంతంగా శ్రమిస్తానన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. జరిగిన కార్య క్రమానికి తహసీల్దార్ సీతారత్నం, ఎంపీడీవో సిహెచ్.కృష్ణ, ఈవోఆర్డి సీతా మహాలక్ష్మి, విద్య కమిటీ చైర్మన్ నార్నే శ్రీనివాసరావు, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, సర్పంచులు ఏల్చూరి శివ పార్వతి హరిబాబు, దూళిపాళ్ల బుల్లి రామయ్య, జూపల్లి రాఘవ రావు, పసల అంజలి నాగేశ్వరరావు, తన్నీరు లేపాక్షి విష్ణు, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్.శ్రీను వలి, దివ్య. రామాంజ నేయులు, అబ్బారెడ్డి.బాలకృష్ణ, మేడ శివదుర్గ, శంకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు భారతి, గుంటుపల్లి పార్థసారథి పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-రాచర్ల : విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న వైసీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. బుధవారం రాచర్లలోని మోడల్ స్కూల్ నందు 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ట్యాబ్‌లు పంపిణీ చేశారు ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసం, బైజుస్ ద్వారా సాంకేతిక విద్యా విధానాలతో ఈ ట్యాబ్‌ల ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే జగనన్న లక్ష్యమన్నారు. ముందుగా ఆయా పాఠశాల్లోని విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా పలువురిని ఎమ్మెల్యే అన్నా అభినందించారు. అనంతరం ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయం

ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబుల పంపిణీ బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేపట్టటం దేశంలోనే మొట్ట మొదట మనమేనని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయ మన్నారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ సనత్ కుమార్ అధ్యక్షత వహించారు. మండలంలోని ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులు మొత్తం 528 మందికి ట్యాబులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబును ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.విజయ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సర్పంచ్ దర్శి నాగమణి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని పెద్ద బొమ్మలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ ంలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కిషోర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగినది. విద్యార్థులు ఈ ట్యాబులను సరియైన విధానంలో ఉపయోగించుకోవాలని, ఈ ట్యాబుల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి మీ యొక్క అభివృద్ధి కొరకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సజీవరాజు, నారాయణ, రంగమ్మ, మల్లికార్జునచారి, రోషన్ బాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

ట్యాబ్‌లతో సాంకేతిక విద్య

జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ట్యాబ్‌లతో విద్యార్థిని విద్యార్థులు సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవచ్చని జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు బుధవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు ఎంఈఓ దాస్ ప్రసాద్ అధ్యక్షతన ట్యాబులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ట్యాబ్‌ల ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయిలో విజ్ఞానాన్ని పొందేందుకు చక్కని అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలపాలని ప్రతి పేద విద్యార్థిని ఉన్నత విద్య వైపు నడిపించేందుకు ఒక మార్గం చూపించారని అన్నారు. ఎంపీపీ దంపతులు రామణ మహాలక్ష్మి, తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు వైసీపీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఎస్ఓ కొండమ్మ విద్యా కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను పేదలకు చేర్చటమే కన్వీనర్ల బాధ్యత

చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : పభుత్వ పథకాలను పేదలందరికీ చేర్చటమే సచివాలయ కన్వీనర్ల, వాలంటీర్ల బాధ్యతని వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు సమావేశం ఎమ్మెల్యే ఆనం నారాయణరెడ్డితో కలిసి నిర్వహించారు. చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్లు విధి విధానాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు పనిచేసి తిరిగి అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలను కొనసాగించేందుకు అందరం కలిసి పనిచేయాలని ఆయన కోరారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ఆనం రాంనారాయణరెడ్డి సారథ్యంలో ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని 100 శాతం సంక్షేమ ఫలాలు గ్రామాలకు అందే విధంగా గ్రామ వాలంటీర్లు సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేసి జగనన్నకు కానుకగా ఇవ్వటమే లక్ష్యంగా కార్యకర్తలతో కలిసి పని చేస్తాయన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-పామూరు : పేదలకు ఉన్నత విద్య అందించాలన్న లక్ష్యముతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఉచితముగా ట్యాబులు పంపిణీ చేయడం జరుగుతున్నదని వివేకా విద్యాసంస్థల కరస్పాండ్ కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయభాస్కర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని బొట్లగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 32 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, రవికిరణ్ శర్మ, పి.రమేష్, సుశీల పాల్గొన్నారు.

30న సీపీఐ సభ : ప్రభాకర్

విశాలాంధ్ర-పామూరు : భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో భాగంగా 30వ తేదీన స్థానిక గుజ్జుల ఎలమందరెడ్డి భవన్‌లో నియోజకవర్గస్థాయిలో ముగింపు సమావేశం జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశమునకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సయ్యద్ మౌలాలి, వై రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్‌లు పాల్గొంటారు. కావున పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశమును విజయవంతం చేయాల్సిందిగా ప్రభాకర్ కోరుచున్నారు.

మేడపిలో ఎర్ర జెండాల ఆవిష్కరణ

సీపీఐ, అనుబంధ సంఘాలు జెండాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని మెడపి గ్రామంలో సీపీఐ, అనుబంధ సంఘాల జెండాలను సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడపి బస్టాండ్ సెంటర్లో సిపిఐ జెండా సీనియర్ నాయకులైన పలుకూరి చిన్న రామయ్య ఆవిష్కరిచగా, ఏఐటీయూసీ జెండాను కదుర్ల కాశీం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్ మాట్లాడుతూ 98 సంవత్సరాలుగా పేద ప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీఅని ఆయన అన్నారు. దున్నేవానికే భూమి కావాలని నినదించిన పార్టీ సీపీఐ పార్టీ అన్నారు. ఈరోజు అధికారంలో కొనసాగుతున్న మతోన్మాద బిజెపి పార్టీ మరలా 12 గంటల పని విధానం తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తుందని ఆయన అన్నారు. ఇప్పుడున్నటువంటి పార్టీలు కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా పేద వర్గాలను దోపిడీ చేయడానికి ఉన్న పార్టీలే తప్ప పేద వర్గాలను కాపాడే పార్టీలు లేవుఅని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది వీర కిషోరాలు రక్తతర్పణతో పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. ఈనాడు అధికారంలో కొనసాగుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా కార్పొరేట్ అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ పేదలపై భారాలను వెస్తుందన్నరు. ఇటువంటి పార్టీలకు బుద్ధి చెప్పాలంటే కార్మికులు ,కర్షకులు ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని తమ హక్కుల సాధన కోసం ముందుండి పోరాడాలని ఆయన కార్మికులు ఉద్దేశించి మాట్లాడారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారికి ఇళ్ల స్థలాలు కేటాయిం చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య మేడపి సిపిఐ శాఖ నాయకులు కడియం ఆదినారాయణ, తాళ్లూరు లింగేశ్వరరావు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

క్వారీ నిర్వహణపై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-బల్లికురవ : మండల పరిధిలోని బల్లికురవ శివారు కొండాయపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 240లో 1.12హెక్టార్ల విస్తీర్ణంలో భాను మినరల్స్ నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీ ఏర్పాటుపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పర్యావరణ ఈఈ నాగిరెడ్డి మాట్లాడుతూ బఫర్ జోన్ పరిధిలోని గ్రామాల ప్రజల అభిప్రాయాలు తీసుకోవటం, తద్వారా వారి నుండి ఏవైనా అభ్యంతరాలు వ్యక్తం అయితే వాటిని పరిగణలోకి తీసుకోవడం ద్వారా క్వారీ యాజ

మాన్యాలకు తగు సూచనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సీతారత్నం, బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు, మల్లయ్యపాలెం సర్పంచ్ జూపల్లి రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా పథకం పేదల పాలిట పెన్నిధి

విశాలాంధ్ర-కనిగిరి : వైయస్సార్ బీమా పేదప్రజలకు వరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుదవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో షేక్ పాషా హుస్సేన్ సహజ మరణం చెందగా ఆ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం తక్షణ పరిహారంగా పది వేలు నామినికి అందించారు. ఈ సంధర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో వైఎస్ఆర్ బీమా పథకం కూడా ఒకటని, దారిద్ర్య దిగువకు దిగువన ఉన్న వారందరికీ వర్తించే విధంగా వై ఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ వైయస్సార్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. కుటుంబ పెద్ద సహజ మరణం పొందిన లేదా ప్రమాదవశాత్తు మరణించిన వైఎస్ఆర్ బీమా పథకం అందేలా వైఎస్ఆర్ బీమా పథకం ప్రవేశ పెట్టారు. అలాగే మిగిలిన క్లైమ్ తోంబై వేలు నామిని ఖాతాకు త్వరలో జమచేయడం జరుగుతుందని అందుకు అవసరమైన పత్రాలను సంబందిత సచివాలయంలో అంద చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సంక్షేమ కార్యదర్శి సురేష్, వార్డు వాలంటీర్ దుర్గా, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల చెంతకు ఇంగ్లీష్ మీడియం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విద్యా విధానంలో నూతన మార్పులు తెస్తూ నిరుపేద విద్యార్థుల చెంతకు ఇంగ్లీష్ మీడియం విద్యను తెచ్చారని హనుమంతునిపాడు మండలం ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. మండల పరిధిలోని మహమ్మదాపురం పాఠశాలలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ట్యాబులు అందించగా వాటిని ఎంపీపీ గాయం సావిత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మార్చాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీపీ సావిత్రి విద్యార్థులని మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకుని విద్యార్థులతో కలసి భోజనం చేయటం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ.జి. పెద్దిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-గిద్దలూరు : విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న వైసీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. బుధవారం గిద్దలూరులోని జడ్పి బాలికల హైస్కూల్, రాచర్లలోని మోడల్ స్కూల్ నందు 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య ను అందించడం కోసం, బైజుస్ ద్వారా సాంకేతిక విద్యా విధానాలతో ఈ ట్యాబ్‌ల ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే జగనన్న లక్ష్యమన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఏంతో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముందుగా ఆయా పాఠశాల్లోని విద్యార్థులు పలు సంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించగా పలువురిని ఎమ్మెల్యే అన్నా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యకు ట్యాబ్‌లు దోహదం

విశాలాంధ్ర-వెలిగండ్ల : సాంకేతిక విద్యను అందించేందుకు విద్యార్థులకు ట్యాబ్ అందిస్తున్నామని జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ రాముల మహాలక్ష్మి అధ్యక్షతన ట్యాబులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్యను అందించేందుకు అందిస్తున్నారని ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్న మనందరి ముఖ్యమంత్రి జగనన్న సంకల్పం నెరవేరుతుందని ఈ విధానం ద్వారా విద్యార్థులు చక్కని విద్యను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. మాజీ జెడ్పిటిసి రామిని తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు చింత విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా మందిర ప్రతిష్ఠ

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని దేగర్లమూడి గ్రామంలో మందిర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాస్టర్ రత్నరాజ్, బేసే కుమార్, ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి ఆర్ జయ, సంఘ పెద్దలు జ్యోతి శ్రీనివాసరావు, రోశయ్య, సలగల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం

సర్పంచి గుడ్డెపోగు రమేష్

విశాలాంధ్ర-పెద్దారవీడు : తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సుంకేసుల సర్పంచి, మండల సర్పంచులసంఘం ఉపాధ్యక్షుడు గుడ్డెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ రమేష్ చేతుల మీదుగా వైసీపీ నాయకులు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజుస్ కంటెంట్‌తో ట్యాబ్ లను బుధవారం పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టారన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించాలనేదే సీఎం జగన్ లక్ష్యం అన్నారు. అనంతరం విద్యార్థులు ధన్యవాదాలు సీఎం మామ అని కేకలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, పిఎంసి చైర్మన్ దుగ్గి చిన్న నారారెడ్డి, వైసీపీ నాయకులు ఆవుల నాగిరెడ్డి, గుర్రం ముత్యాలయ్య, మండ్ల చిన్న పుల్లయ్య, జనరల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ధరల నిర్ణయానికి పంట కోత ప్రయోగాలే ప్రామాణికం

విశాలాంధ్ర-తాళ్లూరు : ధాన్యం పంట ధరల నిర్ణయానికి పంట కోత ప్రయోగాలే ప్రామాణికాలుగా నిలుస్తాయని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో బుధవారం క్షేత్ర పర్యటన సందర్భంగా వరి పంట కోత ప్రయోగాల రాండం ప్లాట్లను ఆయన తనిఖీ నిమిత్తం పరిశీలించారు. రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంటల భీమా, ఎగుమతులు, దిగుమతులు, ధరల నిర్ణయం తదితర అంశాలన్నీ పంట దిగుబడి అంచనాలను బట్టి ఆధారపడి ఉంటాయని, దీనికి పంట కోత ప్రయోగాలే ప్రామాణికాలుగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియ రాష్ట్ర ప్లానింగ్ కార్యాలయం నుండి ఎంపిక చేయబడిన రాండం సర్వే ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు భార్గవి, థర్డ్ పార్టీ ఇన్స్పెక్షన్ కృపా కుమారి, రైతులు పాల్గొన్నారు.

నూతన ఒరవడికి నాంది బై జూస్ విద్యా బోధన

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బైజూస్ విద్యా బోధన ద్వారా నూతన వరవడికి నాంది పలుకుతుందని ప్రకాశం జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఆదం షరీఫ్ (బుజ్జి) అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేత బైజూస్ ట్యాబులు అందించగా విద్యార్థినీ విద్యార్థులకు వాటిని పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అరుణకుమారి, గ్రామ సర్పంచ్ చాట్ల నాగమణి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ తమిదెల రాజశేఖర్‌రెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు గుజ్జుల యోగిరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని మల్కాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం గ్రామ సర్పంచ్ ఎస్.కె కాలేశావలి 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబులను పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు బై జ్యూస్ సంస్థ ద్వారా ప్రత్యేక ట్యాబ్ ల నుండి విద్యా బోధన నిర్వహించే ఏర్పాట్లు చేసిందని దీని ద్వారా విద్యార్థిని విద్యార్థులు నూతన టెక్నాలజీ ద్వారా విద్యను అభ్యసించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సర్పంచ్ కాలేశావలి ఈ సందర్భంగా అన్నారు. గ్రామ ఎంపీటీసీ మేడగం వెంకట్రామిరెడ్డి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ వైసిపి నాయకులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందాలి

– ఎంపీపీ భూలక్ష్మి

విశాలాంధ్ర-తర్లుపాడు : ప్రజాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు లబ్ధిదారులకు సకాలంలో అందేలా చూడాలని ఎంపీపీ భూలక్ష్మి కోరారు. మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఆమె మాట్లాడుతూ మండలంలో కొత్తగా 173 మందికి పెన్షన్లు మంజూ రయ్యాయని అన్నారు, అనుమానాస్పద లబ్ధిదారు లైన 57 మంది పెన్షన్ దారులకు నోటీసులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. వెరిఫికేషన్ లో అర్హులుగా తేలినట్లయితే వారికి కూడా పెన్షన్ వస్తాయని ఎలాంటి భయాందోళనకు గురి కాకూడదని తెలిపారు. మండలంలో అర్హత కలిగిన పేద బలహీన వర్గాల వారందరికీ సకాలంలో సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అని అన్నారు. అనంతరం జడ్పిటిసి వెన్నా ఇందిరా మాట్లాడుతూ మండల హెడ్ క్వార్టర్‌లో పండ్ల మొక్కల నర్సరీ సెంటర్ లనుఏర్పాటు చేసినట్లయితే మండలం అభివృద్ధి దశలో ఉంటుందన్నారు. ప్రభుత్వం మండలానికి ఒక జూనియర్ కాలేజీని కూడా మంజూరు చేసిందన్నారు. మండలంలోని ప్రజలందరికి అధికారులు సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పథంలో నడపాలన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ సకాలంలో అందించి ప్రజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమావేశంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు డి పెద్దమస్తాన్, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డిలుగ్రామపంచాయతీలలో విద్యుత్ సమస్యపై, అంతర్గత రోడ్లపై, గతంలో మొక్కలకు నీళ్లు తోలిన ట్యాంకర్ల బిల్లులపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ నర సింహులు, సూపర్ రింగ్టెండెంట్ అబ్దుల్ రహిమాన్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల్లో తిరగాలంటే సీఎంకి భయం

జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ప్రకటన

విశాలాంధ్ర-ఒంగోలు : ఏనాడూ బందరు అభివృద్ధి కోసం నోరెత్తని మాజీ మంత్రి పేర్ని నాని మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై మొరగడానికి మాత్రం ముందుంటారని ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఇంఛార్జి షేక్ రియాజ్ విమర్శించారు. క్షేత్ర స్థాయిలో వైసీపీ పాలనపై ప్రజా వ్యతిరేకత గుర్తించే ముఖ్యమంత్రి ప్రజల్లోకి వెళ్లేందుకు భయపడుతున్నారని, పరదాలు, బారికేడ్లు మాటున కార్యక్రమాలను కానిచ్చేస్తున్నారని ఎద్దేవా చేశారు. షేక్ రియాజ్ మాట్లాడుతూ "మాజీ మంత్రి పేర్ని నాని ఒక వెధవ, సన్నాసి అనడంలో సందేహం లేదు. జిత్తులమారి నక్క అని తెలిసే జగన్ రెడ్డి పక్కన పెట్టారు. బందరు ఎంపీ బాలశౌరికి ముఖ్యమంత్రితో మంచి వ్యాపార సంబంధాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకొని ఆయన తన అనుచరులకు నామినేట్ పదవులు వేయించుకుంటుంటే... బందరు శునకం పేర్ని నాని మాత్రం తన కొడుక్కి టికెట్ ఇప్పించుకోవడానికి ముఖ్యమంత్రి కాళ్ల చుట్టూ తిరుగుతున్నాడు. నానీకి ఒకటే చెబుతున్నాం –:పవన్ కళ్యాణ్ పై నువ్వు ఎంత మొరిగినా జగన్ టికెట్ ఇవ్వరు. ఇచ్చినా బందరు ప్రజలు నిన్ను ఓడించడానికి సిద్ధంగా ఉన్నారు. గూగుల్‌ను అడిగితే చెబుతుంది 420 ఎవరని? కాపుల నుంచి మంచి నాయకుడు రావాలని పేర్ని నాని మాట్లాడుతున్నాడు.. ఆయనకు మేము ఒకటే చెబుతున్నాం. మీ అధినాయకుడిలా మా నాయకుడు పదవులను అడ్డం పెట్టుకొని దోపిడీలకు, భూకబ్జాలకు పాల్పడలేదు. ఆర్థిక నేరాలకు పాల్పడి జైల్లో చిప్పకూడు తినలేదు. నిజాయతీగా తను కష్టపడి సంపాదించిన సొమ్మును ప్రజల కోసం ఖర్చు చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో 420 ఎవరూ అని గూగుల్ లో టైప్ చేస్తే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కి పేరే వస్తుంది. పవన్ కళ్యాణ్ సీఎం అవ్వడం కోసం కాదు చంద్రబాబును సీఎం చెయ్యడానికి పని చేస్తున్నారని నోటికి ఇష్టమొచ్చినట్లు కూస్తున్నావ్. పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెప్పారు... ఒక్కసారి జనసేన పార్టీకి అవకాశం ఇవ్వండి.. రాష్ట్ర భవిష్యత్తును మార్చే బాధ్యత తీసుకుంటా అన్నారు. నీకు వినపించకపోతే చెప్పు జన సైనికులంతా చందాలు వేసుకొని చెవులకు ఆపరేషన్ చేయిస్తాం. ప్రజలను చూస్తే ముఖ్యమంత్రికి భయం వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నామని పేర్ని నాని మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఆయనకు ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నాం. వైసీపీలో రాష్ట్రంలో ఏ వర్గం ఆనందంగా లేదు. అన్ని వర్గాలను ఈ ముఖ్యమంత్రి మోసం చేశారు. వ్యాపారుల నుంచి పేదవాళ్ల వరకు జగన్ పాలన పోవాలని కోరుకుంటున్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. జీతాలు ఇవ్వకపోతే ఉద్యోగులు ఊరుకుంటారా అని నాని మాట్లాడుతున్నారు... ఉద్యోగ సంఘాల నాయకులే ఈ ముఖ్యమంత్రిని పనికిమాలిన వాడని అభివరి?ంచారు. విశాఖలో పర్మిషన్ లేకుండా ర్యాలీ చేశారంటున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి విశాఖపట్నం వెళ్తే.. ప్రజలే మా నాయకుడికి బ్రహ్మరథం పట్టారు. వేలాది మంది రోడ్ల మీదకు వచ్చి ఆశీర్వదించారు. ఆనాడు పాదయాత్ర సమయంలో ముద్దులు పెట్టి తిరిగిన మీ నాయకుడు... ఈ రోజు పరదాల చాటున, కర్ఫ్యూ వాతావరణలో తిరుగుతున్నాడు. ప్రజలను చూసి ఈ ముఖ్యమంత్రి భయపడుతున్నాడు. ఎక్కడ కనిపిస్తే తిరగబడి కొడతారోనని పరదాల చాటున వెళ్లిపోతున్నాడు. ప్రజా వ్యతిరేకత గమనించే మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం గడపగడపకు వెళ్లడానికి భయపడుతున్నారు. ఒక్క కౌలు రైతు కుటుంబానైనా పరామర్శించారా? ఆదివారం వచ్చి ముఖ్యమంత్రిని తిట్టి వెళ్లిపోతారని పేర్ని నాని మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిని తిట్టడానికో, మంత్రులను విమర్శించడానికో జనసేన సభలు పెట్టదు. ప్రజా సమస్యలు లేవనెత్తడానికి మాత్రమే సభలు, సమావేశాలు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో 3 వేల మంది కౌలు రైతులు చనిపోతే,మీ ప్రభుత్వం ఏం చేసింది. కనీసం బందరు నియోజకవర్గంలో చనిపోయిన ఒక్క రైతు కుటుంబానైనా నువ్వు పరామర్శించావా? వైసీపీ పాలనపై ప్రజల్లో నిజంగా వ్యతిరేకత లేకపోతే పవన్ కళ్యాణ్ ని చూసి ఎందుకు భయపడుతున్నారు? ఆయన ఎక్కడికి వెళ్తున్నారు? ఏం చేస్తున్నారు? అని ఆరాలు ఎందుకు. వారాహి వెహికల్ ను చూస్తే భయం. జనవాణి కార్యక్రమం చేస్తామంటే భయం. కౌలు రైతు భరోసా చేస్తామంటే భయం. ప్రజా వ్యతిరేకత లేకపోతే ఎందుకు ఇంతలా భయపడుతున్నారు అని అన్నారు.

దేశ అభివృద్ధి, దేశ రక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

దేవరపల్లి రంగారావు

విశాలాంధ్ర-చీరాల : ఎందరో మహానుభావులు ప్రాణార్పణలు చేసి స్థాపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశానికి దిశ, దశలను నిర్దేశించి దేశసమగ్రతకు, దేశాభివృద్ధికి బాటలు వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి రంగారావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిరావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు, నాయకులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే దేశాభివృద్ధి, దేశరక్షణ సాధ్యపడుతుందని, ఎందరో మహానుభావులు, త్యాగ ధనుల ఫలితమే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం అని అన్నారు. బాపట్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు ప్రతీ కార్యకర్త ఒక సైనికునిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కోసం ప్రాణ త్యాగంచేసిన మహాను భావులందరికి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీనిపటిష్ట పరిచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేసి పార్టీ విజయానికి బాటలు వేయాలని అన్నారు.

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు దోర్నాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుచున్న ఐదుగురు బాల, బాలికలు టి.స్వాతి (8.వ.తరగతి), ఎస్.కె. మహమ్మద్ రియాజ్ (9.వ.తరగతి), పి.తస్లీమ్ (10.వ.తరగతి), ఎస్.కె.ముహీన (స్టాండ్ బై) (10.వ.తరగతి), ఎ.హర్షవర్ధన్‌రెడ్డి (స్టాండ్ బై) (9.వ.తరగతి) అను వారు అండర్ – 14,17 క్యాటగిరి– "స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా" ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్" పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు షేక్ అబ్దుల్ సలాం మరియు ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామానాయక్, సుబ్రమణ్యంలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి వేదిక : రాష్ట్ర స్థాయి అండర్–14 విభాగం బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల (డిసెంబర్) 29 నుండి 31వ తేదీ వరకు వై.ఎస్.ఆర్.కడప జిల్లా, ప్రొద్దుటూరు గ్రామంలోని పూజ ఇంటర్నేషనల్ స్కూల్ నందు జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో సబ్ జూనియర్ బాల, బాలికలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే అండర్ – 17 విభాగం బాల, బాలికల జనవరి నెలలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిత్యం వహించ నున్నారు. ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలియజేశారు.

రేషన్ దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-మంగళగిరి : నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరులో రేషన్ దుకాణాలను జిల్లా పౌరసరఫరాల అధికారులు పద్మశ్రీ, పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ పేరాల దుర్గారావు బుధవారం తనిఖీ నిర్వహించారు. బియ్యం, కందిపప్పు, పంచదార నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. కార్డుదారులు రేషన్ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు కోరారు.

సీఎంను కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దారవీడు : శ్రీపూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో ముంపునకు గురైన గ్రామాల నిర్వాసితులకు ప్యాకేజ్ నిధులు విడుదల చేసి ఆదుకోవాలని మండల కన్వీనర్ పోలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పిటిసి యేర్వ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య,ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం యర్రగొండపాలెంకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని హెలికాప్టర్ దగ్గర వారు కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించారు. ముంపు గ్రామాల పంపు గ్రామాల నిర్వాసితులతో పాటు మండలంలోని పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే నిర్వాసితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

మహేష్ రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి పోటీ చేస్తారు: కాసు

విశాలాంధ్ర-నరసరావుపేట : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గురజాల నియోజకవర్గం నుంచి కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట నియోజకవర్గం నుంచి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తిరిగి పోటీ చేస్తారని మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి అన్నారు. తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధిష్టానం నిర్ణయం మేరకు తన తనయుడు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గురజాల నుంచి తిరిగి పోటీ చేస్తారని ఆయనకు నరసరావుపేటకు వచ్చే ఉద్దేశం లేదనే విషయాన్ని నర్మగర్భంగా చెప్పారు. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు నరసరావుపేట లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి సంబంధించిన ఫ్లెక్సీలు తప్ప, మరే ఇతర నాయకుల ఫ్లెక్సీలను ముద్రించవద్దని ప్రింటర్లకు ఫోను చేసి బెదిరించారని, ఆ విషయాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీ పరిధిలోని నంద్యాల హైవే రోడ్డులోని జగనన్న కాలనీలో రూ.80 లక్షలతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పేదలు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలంటేనే భయపడేవారని, నేడు జగనన్న ప్రభుత్వంలో రోగులకు మెరుగైన వైద్యం అందజేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిందని, ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానంతో పలు వైద్య సేవలు త్వరలో ఇంటి వద్దకే పూర్తి స్థాయిలో అందించడం జరుగుతుందన్నారు. ముందుగా పలువురు వైసీపీ నాయకులు ఎమ్మెల్యే అన్నాను సన్మానించారు. అనంతరం వైద్య బృందంతో మాట్లాడి అందించే సేవలు గురించి అడిగి తెలిసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, డాక్టర్ భార్గవ్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోటీ ప్రపంచతో పాటు అభివృద్ధి చెందాలి

విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న సర్పంచ్

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రపంచానికి తగినట్లుగా అభివృద్ధి చెందాలని పూరి మెట్ల సర్పంచి ఓగులూరి రామాంజి అన్నారు. మండలంలోని పూరిమెట్ల ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల విద్యార్థులకు బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మంచి విద్యను అందిస్తుందన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశపెట్టి మంచిది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తున్నారు. హెచ్ఎం ఎల్ సుజాత మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలో అధునాతన టెక్నాలజీతో నాణ్యమైన విద్య అందిస్తున్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యను అందుపుచ్చుకొని ప్రయోజకులు కావాలన్నారు. పూరిమెట్లలో 56 ముండ్లమూరులో 71 ట్యాబ్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతలపల్లి వెంకటేశ్వర్లు. ఉపాధ్యాయులు నరసింహారావు, భావన్నారాయణ, శ్రీనివాసరావు, చక్రపాణి, గాంధీ, ఎస్ కే హజరత్ అలీ, భారతి, విజయనిర్మల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో తగ్గిన నేరాలు

వివరాలు వెల్లడించిన ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర -బాపట్ల : గడిచిన ఆరునెలల్లో జిల్లాలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గాయని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్పీ తన సమావేశ మందిరంలో బుధవారం వార్షిక నేరాల వివరాలను వెల్లడించారు. పోలీస్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి నేరాల నియంత్రణ చేయగలిగారన్నారు. నాటుసారా, గంజాయిపై ఉక్కుపాదం మోపి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించామన్నారు. హత్యనేరాలు 57.15 శాతం తగ్గినట్లు చెప్పారు. 2021 ద్వితీయార్థంలో 12 హత్యలు జరగగా 2022 ప్రథమార్థంలో 28 హత్యలు జరిగితే ద్వితీయార్థంలో 12 హత్యలు జరిగాయన్నారు. హత్యప్రయత్నాలు 2021 ద్వితీయార్థంలో 21 కేసులు నమోదు కాగా 2022 ప్రథమార్థంలో 22 కేసులు ద్వితీయార్థంలో 18 కేసులు నమోదైనట్లు చెప్పారు. దీనిని బట్టి 33.33 శాతం నేరాలు తగ్గి యాంటూ చెప్పారు. కిడ్నాప్ కేసులు 43.75 శాతం, అత్యాచార ఘటనలు 54.28, అల్లర్లు 68.66శాతం, తీవ్రఘాత నేరాలు 68.15 శాతం, సాధారణఘాత నేరాలు 18.36 శాతం, చీటింగ్ కేసులు 19.60 శాతం, మహిళలపై నేరాలు18 శాతం, ప్రాపర్టీకేసులు 4.43శాతం, దొంగతనాలు 6.64 శాతం తగ్గాయన్నారు. సీసీకెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడ్డాయన్నారు.పోక్సో కేసుల విషయంలో జిల్లా ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు 51 నమోదు కాగా సమర్థవంతంగా దర్యాప్తు చేసి 85 కేసులలో విచారణ పూర్తి చేయటం జరిగిందన్నారు.రోడ్డుప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య 37.65 శాతానికి, గాయపడిన వారి సంఖ్య 28.35 శాతానికి తగ్గించినట్లు వివరించారు. ఈచలానాలో 47 శాతం వృద్ధి ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో 55.6శాతం వృద్ధి ఉండగా జరిమాన విషయంలో 127.50 శాతం వృద్ధి ఉన్నట్లు వివరించారు. ఈ ఏడాది లోక్ అదాలత్‌లో 2,095 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. నాటుసారా నియంత్రణలో భాగంగా 13 మందిపై పీడీయాక్ట్ ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించటం జరిగిందన్నారు. సముద్రతీరంలో పోలీసులు ప్రత్యేక గస్తీ ద్వారా 20 మంది ప్రాణాలు కాపాడినట్టు ఎస్పీ జిందాల్ వివరించారు.

వ్యవసాయ, ఉత్పత్తి రంగాలకు రుణాలివ్వాలి

బ్యాంకర్లతో కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర - బాపట్ల : వ్యవసాయ, ఉత్పత్తి రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పించి విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ కె. విజయకృష్ణన్ అన్నారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణాలు ఇవ్వాలన్నారు. ఉత్పత్తి రంగాలు పెరిగితే జిల్లా మరింత అభివృద్ధిలో పయనిస్తుందన్నారు వ్యవసాయ రంగానికి రూ. 8,304.94 కోట్లు ఇవ్వాలనే లక్ష్యాలను చేరుకోవాలన్నారు. గడిచిన ఆరు నెలలకు కేవలం రూ.3,189.69 కోట్లు రుణాలే ఇవ్వడంపై ఆరాతీశారు. కేవలం 35 వేల మందికే సి.సి.ఆర్.సి. కార్డులు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అర్హులైన రైతులకు కార్డులు జారీ చేసి పంట రుణాలు ఇవ్వాలన్నారు. ప్రాధాన్యత రంగాలకు రూ.16,391.39 కోట్ల రుణాలు ఇవ్వాలనే లక్ష్యం తప్పనిసరిగా చేరుకోవాలన్నారు. ఇప్పటివరకు రూ. 9,301.33 కోట్లు రుణాలు ఇవ్వడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ, ఉత్పత్తి, ప్రాధాన్యత, పరిశ్రమలు తదితర రంగాల అభివృద్ధి కి 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు రూ.14,416.82 కోట్ల రుణాలను పంపిణీ చేశామన్నారు. పొదుపు మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా రుణాలు ఇవ్వాలన్నారు. బాపట్ల జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పేలా ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. పశు, మత్స్యసంపద వృద్ధికోసం యూనిట్లకు రుణాలు ఇవ్వాలన్నారు. జగనన్న తోడు పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వేగంగా రుణాలు ఇవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు చెప్పారు. ఎల్.డి.ఎమ్. కృష్ణానాయక్, ఆర్.బి.ఐ. ఏ.జి.ఎమ్. శరత్ చంద్, యూ.బి.ఐ. రీజనల్ హెడ్ కె. అరుణ సవిత, యూ.బి.ఐ. డిప్యూటీ రీజనల్ హెడ్ జయజీవన్, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం, కొల్లూరులో మహిళా మార్ట్‌లు

జిల్లాలో సంక్రాంతి నాటికి నిజాంపట్నం, కొల్లూరు మండలాల్లో జగనన్న మహిళా మార్ట్‌లను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జాతీయ ఉపాధి హామీ ద్వామా ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో జగనన్న మహిళా మార్ట్‌ల ద్వారా స్వయ సంఘాల మహిళలకు జీవనోపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. జిల్లాలో వై.ఎస్.ఆర్ చేయూత పథకం ద్వారా ఇప్పటికి రెండు విడుతల్లో సుమారు రూ.500 కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్ , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సాంస్కృతికోద్యమ సారథి ప్రజానాట్యమండలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కళ కళకోసం కాదు, ప్రజలకోసం అని నినదించి ప్రజా సాంస్కృతికోద్యమ సారథిగా ప్రజానాట్యమండలి నిలిచిందని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతీ వరప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఐ 98వ ఆవిర్భావదినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్ మాట్లాడుతూ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బావుట ఎగురవేసింది ప్రజానాట్యమండలేనని తెలిపారు. ఎందరో మహారచయితల రచనల సందేశాన్ని కళారూపాలుగా మలచి పల్లెల్లో, పట్టణాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించిందని చెప్పారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై ముందుగా పోరాడేది కమ్యూనిస్టు పార్టీనని, ప్రజలను చైతన్యవంతులను చేయడం, కార్మికుల హక్కులను కాపాడటంలో ఆనాటి నుంచి నేటి వరకు పనిచేస్తుందన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని రగిలించటం, వారిని పోరాటాలకు సంసిద్ధం చేయటంలో ప్రజా నాట్యమండలి కీలక పాత్ర పోషించిందని వివరించారు.